తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
27 నవంబర్ 2025
పేజీలు : 10

# పల్లె పీఠంపై యువత చూపు !



- పంచాయతీ రిజర్వేషన్ తీరుపై సర్వత్రా చర్చ
- రిజర్వేషన్ల ప్రక్రియ పై పెదవివిరుస్తున్న ఆశావాహులు
- అభ్యర్థుల ఎంపికపై గ్రామస్థులతో చర్చలు
- జిల్లావ్యాప్తంగా అన్ని పార్టీ నేత మధ్య కొరవడిన సంఖ్యత

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 26 (జనం సాక్షి)**
స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో గ్రామాల్లో జోరుగా ఎన్నికల చర్చ మొదలైంది. ఎన్నికల ప్రచారానికి అనుకున్నంత సమయం లేకపోవడంతో గ్రామాల్లో ఎక్కడ చూసిన ఆశావాహులు ఇంటింటికి వెళ్లి పరిచయం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల తీరును దృష్టిలో ఉంచుకుని యువత మొదటిసారిగా సర్పంచ్ బరిలో దిగడానికి ఇప్పటి నుంచే ఒక అంచనాకు వస్తున్నారు. స్థానిక సంస్థల కోసం ఇప్పటి నుంచే అన్ని పార్టీల నాయకులు పావులు కదుపుతున్నారు. పంచాయతీల్లో సర్పంచ్ పదవి ఎంతో కీలకం. దీంతో ఈ పదవి కోసం అనేక మంది గ్రామస్థాయి నాయకులు అధిష్ఠానం ఆశీస్సుల కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ తమకు అభయం ఇచ్చిందని చెప్పుకుంటూ.. మరికొందరు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసుకోవడానికి సిద్ధపడుతున్నారు. ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని పార్టీల నుంచి తమకంటే తమకు మద్దతు లభిస్తుందని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండడంతో ఆయా పార్టీల ముఖ్య నాయకులతో ఉదయం నుంచి ఆశావాహులు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

**పల్లెపీఠంపై యువత చూపు..**
పల్లెటూరి పెద్దరికానికి క్రమంగా కాలం చెల్లుతోంది. గ్రామాల్లో కాలానుగుణంగా వస్తున్న మార్పులు ఈ నేపథ్యంలో 20 ఏళ్ల నుంచి 35 ఏళ్ల మధ్య వ్యక్తులపై ఎక్కువ చర్చ జరుగుతుంది. ఆర్థిక బలం ఉన్న యువ తను బరిలోకి దింపేందుకు పాతతరం నాయకులు మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగ, వ్యాపారాల్లో ఉన్న వ్యక్తులు సొంత ఊరికి ఎంతోకొంత చేయాలన్న తలంపుతో సర్పంచ్‌గా బాధ్యతలు పంచుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. పల్లెల్లో అనవసరపు పట్టుదలకు పోయి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి వివాదాలకు కాలుదువ్వే కొంతమంది పెద్దలను గ్రామీణులు దూరం ఉంచుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా పోలీసు స్టేషన్తో పాటు తహశీల్దార్, ఎంపిడివో కార్యాలయాల్లో పనులు చక్కబెట్టే ఉన్నత విద్యావంతులకు స్థానిక సమస్థల్లో అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో కనీస మౌళిక సదుపాయాలైన తాగునీరు. రహదారులు, వీధి లైట్లు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు లేకపోవ డాన్ని గ్రామస్థులు జీర్ణించుకోలేక యువతకు అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు బావిస్తున్నట్లు సమాచారం.

**రిజర్వేషన్ల తీరుపై అసంతృప్తి..**
స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందుగా ప్రకటించిన రిజర్వేషన్లు, కొత్తగా ప్రకటించిన రిజర్వేషన్లపై అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వచ్చాయని ఈసారి సర్పంచ్ బరిలో నేనే ఉంటాను అనుకునే కొంతమందికి చుక్కెదురైంది అయింది. మొదటిసారి ప్రకటించిన రిజర్వేషన్లు కొంతమందికి అనుకూలంగా ఉండడంతో ఆయా గ్రామాలలో ప్రజలతో మమేకమై తాను సర్పంచిగా పోటీ చేస్తున్నానని తనకే మీ ఓటు వేసేలా చూడాలని ఒప్పించడం జరిగిందని ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిన్న ప్రకటించిన రిజర్వేషన్లు తనకు అనుకూలంగా రాకపోవడంతో చాలామంది నిరాశకు గురయ్యారు. సంగారెడ్డి జిల్లాలోని అనేక పంచాయతీలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. దీర్ఘకాలంగా పార్టీలో ఉండి సేవ చేసిన వారికి అవకాశం రాకపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఏర్పడింది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పిల్లోడి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీలో ఉంటూ సర్పంచిగా గ్రామానికి సేవలు అందించారు. మిగతా 10లో..



## ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి**

**మక్తల్, నవంబర్ 26 (జనంసాక్షి)**
ముంపు గ్రామాల సమస్యలకు పరిష్కరిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామ శివారులో జూరాల ప్రాజెక్టు సంగంబండ రిజర్వాయర్‌లో ముంపు గ్రామాల భూ నిర్వాసితులతో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో ఎంతో అనుబంధం ఉందన్నారు. గతంలో సంగంబండ ప్రాజెక్టలో బండ తొలగింపు కోసం వచ్చానని గుర్తు చేశారు. హెలికాప్టర్‌తో సంగంబండ, భూత్పురు, నేరేడుగం, అనుగొండ, అంకెన్ పల్లి , దాదన్ పల్లి, ముంపు గ్రామాలను ఏరియల్ సర్వే చేయడం జరిగిందన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముంపు గ్రామాలలో ఉన్న దేవాలయాల పునర్ని ర్మాణం చేపడతామన్నారు. నర్వ మండలం జంగం రెడ్డి పల్లిలో 57 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తానన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రతినిత్యం ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో పరితపిస్తారని అన్నారు. మంత్రి శ్రీహరి వత్తిడి వల్లే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నప్పటికీ ఇక్కడికి రావాల్సి వచ్చింద న్నారు. ఎన్నికల అనంతరం ఈ ప్రాంత సమస్యలను పరిశీలిస్తా మని ఉత్తమ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మాజీ సర్పంచి గడ్డం రమేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**





**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (జనం సాక్షి):**
పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. బుదవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీచెశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న మిగతా 10లో..



## ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలి

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**సదాశివపేట నవంబర్ 26(జనం సాక్షి)**
భక్తి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటే విముక్తి కలుగు తుందని మెదక్ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని హనుమాన్ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ పునర్ ప్రతిష్టాపన, గజస్తంభన ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భక్తి మార్గాన్ని ఎంచుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సన్నద్ధమైన అధికార వ్యవస్థ

- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- డిసెంబర్ 11,14,17 తేదీల్లో ఎన్నికలు
- జిల్లా వ్యాప్తంగా అమల్లోకి ఎన్నికల కోడ్
- సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా 613 పంచాయతీలు
- 5370 వార్డులకు ఎన్నికలు
- పోటీకి సిద్ధమవుతున్న ఆశవాహులు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 26(జనం సాక్షి)**
స్థానిక సంస్థ ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థానిక సమరానికి సిద్ధం కావాలని అన్ని రాజకీయ పార్టీలు తమ తమ స్థానిక నాయకులకు సమా చారం ఇచ్చారు. దీంతో గ్రామాలలో వేడి మొదలైంది . జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికలపై చర్చ జరుగుతుంది.



## మెదక్ విద్యుత్ డివిజన్ ఇంజనీర్‌గా రామేశ్వర స్వామీ

**మెదక్, నవంబర్ 26 (జనం సాక్షి):**
మెదక్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డిఈ)గా రామేశ్వర్ స్వామి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సంగారెడ్డి టిఆర్ఈ ఏడిఈగా విధులు నిర్వహిస్తున్న రామేశ్వర స్వామి పదోన్నతిపై మెదక్ డివిజన్ డిఈ నియమితులయ్యారు. ఈసందర్భంగా మెదక్ విద్యుత్ అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామేశ్వర స్వామీ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు,సిబ్బంది సహకారంతో మెదక్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో 1104 యూనియన్ నాయకులు నేత ప్రసాద్, విఠల్, రాంపురం నాగేష్, వరప్రసాద్, కామారం శ్రీనివాస్, రెడ్డి, విజయ్ కుమార్, రవీందర్ గౌడ్,మరాఠీ శ్రీనివాస్, ఇబ్రహీం,దుర్గా ప్రసాద్,టెక్మల్ సంగయ్య,బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఎక్కువ జీపీఏలు వచ్చేటట్లు కృషి చేయాలి



**తూప్రాన్ నవంబర్ 26 (జనం సాక్షి):** పదవ తరగతి పరీక్షలలో ఎక్కువ జీపీఏ వచ్చేటట్లు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర విద్యా పరిశోధన మండలి రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు తెలిపారు. మనోహరాబాద్ మండలం కల్లకల్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసరావు ఆకస్మికంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లకల్ మరియు ప్రాథమిక పాఠశాల కాళ్లకల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ఆయన పాఠశా లలోని పరీక్ష పత్రాలు, వివిధ విషయాల ప్రారంభ పరీక్ష పత్రాలు, ఏటీఎల్ డిజిటల్ లేబరేటరీ, విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు నమోదు క్షుణ్ణంగా పరిశీలించినారు. తదుపరి కొన్ని సలహా సూచనలు ఇచ్చినారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు. పదవ తరగతి జిపిఏ ఎక్కువ వచ్చినట్టు తగు జాగ్రత్త తీసుకోవాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమ ంలో మండల విద్యాధికారి వెంకటస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు హరికృష్ణ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థంలో ఘనాపాటి మరాఠీ

- రాష్ట్ర స్థాయికి ఎంపికైన మరాఠీ మొక్షిత
- చిన్నతనం నుంచే భగవద్గీతను పఠిస్తూ



**నారాయణపేట నవంబర్ 26(జనం సాక్షి):** చిన్ననాటి నుంచి భగవద్గీత పఠనం చేస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠ శాల చిన్నారి విద్యార్థి భగవద్గీత కంఠస్థంలో ఘనాపాటిగా నిలిచింది. నారాయణ పేట జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్వర్య ంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు నిర్వహించారు. ఒకటవ తరగతి వరకు నిర్వహించిన పోటీలో అశోక్ నగర్ శిశుమందిర్ పాఠశాలకు చెందిన మోక్షిత మరాఠీ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మరాఠీ వెంకట రాములు స్వప్న రాణి మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి సంప్రదాయ పద్ధతులను నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులపై ఉందన్నారు. తమ బిడ్డకు చిన్న పుటి నుంచే హనుమాన్ చాలీసా, భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తు న్నామ న్నారు. ఇలాంటివి నేర్పించడం వల్ల విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరు లుగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రతి తల్లిదం డ్రులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిల్లలను తీర్చిదిద్దాలని కోరారు.

# పాఠశాలలో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేస్తాం

### జిల్లా విద్యాధికారి ఇ.శ్రీనివాస్ రెడ్డి



**కోహెడ, నవంబర్ 26 (జనంసాక్షి):** మండలం లోని వరికోలు పాఠశాలలో మౌలిక వసతులను వెంటనే పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా విద్యాధి కారి ఇ.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం అసిస్టెంట్ ఇంజనీర్ సాయికిరణ్ తో కలిసి వరికోలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదులు లేక రేకుల షెడ్‌లలో విద్యాభ్యాసం చేస్తున్నారని, అబ్బాయిలకు టాయిలెట్స్ లేవు అని, అలాగే పాఠశాల గ్రౌండ్ ఎగుడు దిగుడుగా ఉండి వర్షాలు పడితే నీరు గ్రౌండ్ లో నిలువ ఉండడం జరుగుతుందని పరిశీలించడం జరిగింది. అలాగే వరికోలు ఉన్నత పాఠశాలలో తరగతి గదులలోని ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ పాక్షికంగా దెబ్బ తినడం జరిగిం దని, టాయిలెట్స్ పూర్తిగా నీటితో నిండిపోవడం వలన విద్యార్థులు ఉపయోగించుకోవడానికి వీలు లేకుండా ఉన్నాయని అన్నారు. వాటిని పరిశీలించి పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేవు అని గుర్తించమన్నారు. నూతన తరగతి గదులతో కూడిన భవనానికి,టాయిలెట్స్ కు, ఫ్లోరింగ్ కు, గ్రౌండ్ లెవెలింగ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ ను ఏ.ఈ సహకారంతో తయారు చేయించి జిల్లా కలెక్టర్ కి సమగ్ర నివేదికతో సమర్పిస్తామని జిల్లా విద్యాధికారి తెలియజేశారు. పర్యవేక్షణలో భాగంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, సమయ పాలన, పాఠశాల రికార్డులు పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి ప్రణాళికతో కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి ఎస్ ఎస్ సి లో వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండల విద్యాధికారి ఆర్.పద్మయ్య, ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణవేణి, కే.వేణుగోపాల్, సిఆర్పి సంపత్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎంఆర్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**మక్తల్ నవంబర్ 26 (జనంసాక్షి)**
స్థానిక కేశవనగర్ కర్రెమ్మ దేవాలయం ఆవరణలో బుధవారం భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు, టీఎంఆర్పీఎస్ (తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎంఆర్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రెం ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం పొంది 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యావత్ దేశ ప్రజలంతా బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు అలంకరించి నివాళులర్పించడం జరిగిందన్నారు. రాజ్యాంగం ఆమోదం పొందిన ఇదే రోజున టీఎంఆర్పీఎస్ కూడా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పట్ల జరుగుతున్న కుల వివక్షత, దౌర్జన్యాలను అరికట్టేందుకు గాను 2015 నవంబర్ 26న ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

టీఎంఆర్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో తెలం గాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో కమిటీలను నిర్మించుకొని, ఏబీసీడీ వర్గీకరణ కొరకు నిరంతరం చలో ఢిల్లీ, వివిధ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు.

ఈ పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఆగస్టు 1న వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసి బిల్లు పాస్ చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణలోని అన్ని జిల్లాల మాదిగలు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కర్రెం ఆంజనేయులు మాదిగ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ జిల్లా గౌరవ సభ్యులు కె. నాగేష్, ఎంఆర్. కొండయ్య, కె. బాబు, కె. లక్ష్మీ, కె. శివరాజ్, కె. లింగప్ప, కె. లిక్కెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించే వారినే గెలిపించాలి

### సీపీఐ దూల్మిట్ట మండల కన్వీనర్ వలబోజు నర్సింహా చారి



**చేర్యాల/దూల్మిట్ట (జనంసాక్షి) నవంబర్ 26 :** ప్రజా సమస్యలను పరిష్కరించే వారినే గ్రామ సర్పంచ్ గా గెలిపించుకోవాలని దూల్మిట్ట మండల సిపిఐ పార్టీ కన్వీనర్ వలబోజు నర్సింహా చారి విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా నీతి నిజాయితీగల అభ్యర్థులను గుర్తించి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ను కోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపై ఉందన్నారు. యువత అంతా చైతన్యపూరితంగా వివరించవలసిన సమయమిదేనని అన్నారు. ఓటు విలువ గ్రామ సర్పంచ్ బాధ్యత అంటే ఏందో ప్రజలకు వివరించి చెప్పి మంచి వ్యక్తిని గెలిపించేటప్పుడు ప్రతి ఓటరును చైతన్య పరచాలని ఆయన యువతను కోరారు. ఈ సందర్భంగా ఆయనతో సీనియర్ నేత ఈరి భూమయ్య, గుండెల్లి సంపత్, యాసరేని బాలరాజు, కనకయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరు : తపస్



**కృష్ణ, నవంబర్ 26 (జనం సాక్షి):**



ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని కృష్ణ మండల తపస్ ఉపాధ్యాయ సంఘం మండల గౌరవ అధ్యక్షురాలు నర్మదా, అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ అన్నారు.జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి ద్వారా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ ఒక్కటే పోరాటం చేస్తుందన్నారు. మండల ంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాని కి తాము ముందు ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షురాలు పద్మ, అధ్యక్షుడు రమేష్,ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్‌లకు ఉపాధ్యాయులు, తదితరులు, స్నేహితులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తపస్ గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సీని వెంటనే అమలు చేయాలి

**పెండింగ్ బిల్లులు, డీఏలను విడుదల చేయాలి**
**ఉద్యోగ విరమణ చేసిన టీచర్లకు,ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి**
**డైట్ లెక్చరర్,డిఇఓ పోస్టులను వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి**
**ఉద్యోగ ,ఉపాధ్యాయ కార్మికులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలి**
**టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి. కొండల్ రెడ్డి**




**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 26(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న పిఆర్సీని వెంటనే అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. పెండింగ్ బిల్లులు, డీఏలను విడు దల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన టీచర్లకు, ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. బుధవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరై కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్భాటంగా 33 జిల్లాలు ఏర్పాటు చేసి ఎలాంటి విద్యాధికారి పోస్టులను మంజూరి చేయకుండా గత ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఈ ప్రభుత్వమైనా ప్రతీ జిల్లాకు జిల్లా విద్యాధికారి పోస్టును మంజూరి చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన మండలంలో యం ఆర్ సి కార్యాలయ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఎన్నికల ముందు ప్రభుత్వ హామీ మేరకు పిఆర్సినీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జేఏసీ తో కుదుర్చుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య విధానాన్ని అందించే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్నీ కేటాయించకుండా జిఓ 25 ప్రకారం సర్దుబాటు చేయడం సరి కాదన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది, ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఆరంభ షూరత్వం, ప్రచార ఆర్భాటం తప్ప పాఠశాల విద్యాశాఖలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాయులుగా డిఈడి ,బిఈడి పూర్తి చేసి డీఎస్సీ , టిఆర్టి ల ద్వారా నియామకమై ఇరవై , ముప్పయి ఏళ్లు పూర్తయిన తర్వాత టెట్ రాయాలని నిబంధనలు విధించడం దుర్మార్గమని అన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుక వచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యా యులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని జేఏసీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతినెలా 700 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లును చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన వారి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్నటువంటి ఐదు విడుదల కరువు భత్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఖాళీగా ఉన్నటువంటి జిల్లా విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని, డైట్ కళాశాలలో ఉన్నటువంటి ఖాళీలలో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా డైట్లలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా ఉపాధ్యాయ విద్య పూర్తిగా నిర్వీర్యమైందని ఇప్పటికైనా డైట్, బిఈడి కాలేజీలో ఉన్న ఉపన్యాసకుల పోస్టులను వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను చిన్న, చిన్న పొరపాట్ల పేరిట సస్పెండ్ చేసి భయ భ్రాంతులకు గురి చేయడం సరి కాదని వారు అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఉపాధ్యాయులపై అనేక ఆంక్షలు విధించడం సరి కాదని వారు అన్నారు. ఈ సమావేశ ప్రారంభంలో ఎపీటీఎఫ్ పూర్వ కార్యదర్శి ఉపాధ్యాయ ఉద్యమ నేత నారాయణ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ మాసపత్రిక మాజీ సంపాదకులు శశిధర్ రెడ్డి సీనియర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య, హీరా లాల్, రాజేంద్ర ప్రసాద్, అల్వాల రమేష్,రజిత, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గోపాల్, విఠల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సన్నద్ధమైన అధికార వ్యవస్థ



**సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్..**
మొదటి విడత.. ఈ నెల 27,
రెండో విడత ఈ నెల 30,
మూడో విడత డిసెంబర్ 03,
నామినేషన్ స్వీకరణ గడువు... ఈనెల 29, డిసెంబర్ 2 ,డిసెంబర్ 5 నామినేషన్ల పరిశీలన... ఈ నెల 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 నామి నేషన్ల ఉపసంహరణ... డిసెంబర్ 3, డిసెంబర్ 6, డిసెంబర్ 9, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన.. డిసెంబర్ 3, డిసెంబర్ 6, డిసెంబర్ 9
పోలింగ్ తేదీలు.....డిసెంబర్ 11, డిసెంబర్ 14, డిసెంబర్ 17, పోలింగ్ సమయం....ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు
ఓట్ల లెక్కింపు....
పోలింగ్ రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి ప్రారంభం
జిల్లాలోని మండలాలు.... 25
పంచాయతీలు...613
వార్డులు.... 5370
ఓటర్ లు... 744157
పురుషులు...368270
మహిళలు... 375843
ఇతరులు... 44
మండలంలోని గ్రామాలు,వార్డులు
అందోల్ 25 గ్రామపంచాయతీలు 224 వార్డులు
చౌటకూర్ 15 పంచాయతీలు 134 వార్డులు
గుమ్మడిదల 8 పంచాయతీలు 66 వార్డులు
హత్నూర 38 పంచాయతీలు 334 వార్డులు
ఝరాసంగం 33 పంచాయతీలు 288 వార్డులు
కోహిర్ 23 పంచాయతీలు 214 వార్డ్ లు
కంది 22 పంచాయతీలు 212 వార్డులు
కంగ్టి 33 పంచాయతీలు 280 వార్డులు
కల్హే ర్ 15 పంచాయతీలు 134 వార్డులు
కొండాపూర్ 24 పంచాయతీలు 22 వార్డులు
మనూర్ 22 పంచాయతీలు 184 వార్డులు
మొగుడం పల్లి 22 పంచాయితీలు 200 వార్డులు
మునిపల్లి 30 పంచాయితీలు 262 వార్డులు
నాగిల్ గిద్ద 33 పంచాయితీలు 258 వార్డులు
నారాయణఖేడ్ 47 పంచాయతీలు 394 వార్డులు
నిజాంపేట్ 18 పంచాయతీలు 152 వార్డులు
న్యాల్కల్ 38 పంచాయితీలు 332 వార్డులు
పటాన్చెరు 3 పంచాయతీలు 36 వార్డులు
పుల్కల్ 19 పంచాయతీలు 172 వార్డులు
రాయి కోడ్ 32 పంచాయతీలు 270 వార్డులు
సదాశివపేట 30 పంచాయతీలు 272 వార్డులు
సంగారెడ్డి 11 పంచాయతీలు 14 వార్డులు
సిర్గాపూర్ 28 పంచాయతీలు 226 వార్డులు
వట్పల్లి 22 పంచాయితీలు 190 వార్డులు
జహీరాబాద్ 22 పంచాయతీలు 210 వార్డులు.



## కాంగ్రెస్‌కు ఎదురు లేదు

**- ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**

**శివ్వంపేట నవంబర్ 26 జనంసాక్షి :** నర్సాపూర్ నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం శివయ్య గూడెం గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి గూడెం తాజా మాజీ సర్పంచ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన జన రంజకమైన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పునాదులు అవుతాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీ ఏ సీ ఎస్ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలి మామిడి నవీన్ గుప్తా, మాధవ రెడ్డి, సుదీర్ రెడ్డి, వారాల గణేష్, గోమారం మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కే. వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## నేటి నుండే పంచాయతీ నామినేషన్లు

**పటాన్చెరు నవంబర్ 26 (జనం సాక్షి)** గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2025 పటాన్చెరువు మండల పరిధిలోని భానూరు , నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ సమర్పణ నేటి నుండి ప్రారంభమై 29 నవంబర్ తేదీ వరకు మండల ప్రజా పరిషత్ పటాన్చెరు యందు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడునని ఎంపీడీవో యాదగిరి బుధవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు నవంబర్30 తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, డిసెంబర్ 3న సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్ ఉపసవరణ ఉంటుందనీ అన్నారు. తదనంతరం గుర్తుల కేటాయింపు ఉంటుందని,11 డిసెంబర్ ఉదయం 7 గంటల నుంచి 1 గంట వరకు సంబంధిత పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఎన్నికల కౌంటింగ్ నిర్వహిస్తామన్నారు. అదే రోజు కౌంటింగ్ తదనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించ బడుతుందని తెలిపారు.

## గొల్ల కురుమలను అణిచివేస్తున్న కొమ్మూరి

**- టీడీపీ యువత అధికార ప్రతినిధి ఒగ్గు రాజు**



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 26:** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యం పొద్దిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి గొల్ల,కురుమల ఆరాధ్య దైవం. ఈ దేవస్థాన చైర్మన్, కమిటీ నియామకంలో గొల్ల, కురుమలకు గత కొన్ని సంవత్సరాలుగా కావాలనే జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్యాయం చేస్తూ అణిచివేయాలని కంకణం కట్టుకున్న ట్లు వ్యవహరిస్తున్నారని టీడీపీ యూత్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు కురుమ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్పు బీర్ల ఐలయ్య అసెంబ్లీ సాక్షిగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి సేవలు, కమిటీ చైర్మన్ సహా గొల్ల కురుమలకే కేటాయించాలని మాట్లాడిన మాటలను పట్టించుకోకుండా ఎంపీ చామల గొల్ల కురుమలకు న్యాయం జరగాలని కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కమిటీ పూర్తి బాధ్యతలు గొల్ల కురుమలకే హక్కు ఉంటుందని మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. కాంగ్రెస్ బీసీ యువ నాయకుడు నాగపురి కిరణ్ ఎంపీ తో, చీఫ్ విప్పి తో మాట్లాడి గొల్ల కురుమలకు న్యాయం చేస్తామని చెప్పారు. రేపు జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతాప్ రెడ్డి నాయకత్వాన్ని గొల్ల కురుమలు తిప్పి కొడతామని తెలియజేస్తూ ఇప్పటికైనా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవ స్థానం కమిటీ పూర్తి బాధ్యతలు గొల్ల కురుమలకు ఇవ్వని పక్షంలో అంచలం చలుగా గొల్ల కురుమల అందరం కలిసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు.



## స్థానిక ఎన్నికలలో బీసీలకు తీవ్ర అన్యాయం

**- బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చింతపల్లి చండీశ్వర్ గౌడ్**

**చారకొండ నవంబర్ 26 (జనంసాక్షి) :** మండలంలోని విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చింతపల్లి చండీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరిగిందని ఆవేద వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లలో బీసీలకు ఇంతకుముందు ఉన్న వాటికంటే తగ్గించి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 480 సర్పంచ్ స్థానాల లో బీసీలకు కేవలం 61 స్థానాలు మాత్రమే కేటాయించగా ఎస్టీలకు 133, ఎస్సీలకు 85,అండ్ రిజర్వ్ 151 స్థానాలు చూపించారని వివరించారు.బీసీలకు దాదాపుగా 150 స్థానాలు రావాల్సి ఉందని 23% ప్రకారం కనీసం 101 స్థానాలు రావాలని ఆయన పేర్కొన్నారు.చారకొండ మండలంలోని మొత్తం 17 స్థానాలకు గాను ఒక్క బీసీ రిజర్వేషన్ అమలు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. కుల గణన ప్రకారం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు వినతి పత్రం సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాగి పని యాదగిరి ఆచారి,పిఎసిఎస్ డైరెక్టర్ బొమ్మరమోని రమేష్,గుండె గణేష్,బొడ్డు శ్రీశైలం,జెసిబి వెంకట్ నారాయణ,శివకర్ జానకి రామ్,కీసరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు



**గట్టు,నవంబర్ 26 (జనం సాక్షి) :** గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీ శ్రీ రామలింగేశ్వర ఆలయం శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం నుండి శ్రీశైలం కు శివ స్వాములు ఇరుముడితో బయలుదేరారు. శివ స్వాములు గత నెల 22వ తేదీన శివమాల ధరించి బుధవారం నాడు ఉదయం తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడితో పాదయాత్రకు శ్రీశైలంకు బయలుదేరారు.

## భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన

**సంగారెడ్డి, నవంబర్ 26 (జనం సాక్షి)**



సదాశివపేట పట్టణంలోని హనుమాన్ నగర్ లో శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన వెంట మండల అధ్యక్షులు నాగేశ్వర్, భవాని ప్రసాద్, నాగరాజు, శంకర్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవస్థానానికి రూ. లక్ష 16 రూపాయలు విరాళం

**వెల్దండ నవంబర్ 26 (జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని చెర్కూరు గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం, ఆంజనేయస్వామి ఆలయానికి , అదే గ్రామానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, ఆమనగల్ ఈనాడు రిపోర్టర్ చెన్నారం వెంకటేశ్వర్లు రూ.1 లక్ష 16 రూపాయలు విరాళం అందజేశారు. చెర్కూరు గ్రామంలో బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ గోలి గోవర్ధన్ రెడ్డి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర మౌళి, రామచంద్రయ్య, సత్యనారాయణ, శశిధర్, భీమయ్యగౌడ్, మైసయ్య, లాలయ్య, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# నాసిరకం బీటీ రోడ్ నిర్మాణంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**కాంట్రాక్టర్, క్వాలిటీ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి లేఖ**
**రామస్వామి గుట్ట తాండ ప్రజల కల సాకారం**
**పెద్దఆదిరాల నుంచి చిన్న రేవల్లి వరకు కొత్త బీటీ రోడ్డు**
**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, నవంబర్ 26 (జనంసాక్షి):** బాలానగర్ మండల పరిధిలోని బోడగుట్ట తండా నుంచి దేవుని గుట్ట తాండ వరకు నాసిరకంగా నిర్మించిన 1 కిలో మీటర్ బీటు రోడ్డు నిర్మాణానికి కారణ మైన కాంట్రాక్టర్, రోడ్డు నాణ్యతను ధ్రువీకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరారు.

ఈ మేరకు బుధవారం గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు లేఖ రాశారు. దేవుని గుట్ట తండాలో వేసిన బీటు రోడ్డు ఒక రోజుకే గుంతలు పడిపోవడం చేతితో లాగితే రోడ్డుపై వేసిన బీటీ పెళ్లలుగా రావడం బీటీ కింద కంకర వేసిన ఆనవాళ్లు లేక పోవడంతో తాండ ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడం అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అప్పుడే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తీవ్రంగా స్పందించి నాసిరకంగా వేసిన కొత్త బీటీ రోడ్డు మొత్తాన్ని తీసి వేసి దాని స్థానంలో పూర్తి నాణ్యత ప్రమాణంతో కొత్త రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించడం, వెంటనే అధికారులు నాసిరకం రోడ్డును తొలగించడం తెలిసిందే, ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ట్రైబల్ వెల్ఫేర్ ఈఈకి లేఖ రాశారు. నాసిరకం రోడ్డు కారణంగా ప్రభుత్వం అప్రదిష్ట పాలయిందని, ప్రజాధనం వృధా అయ్యిందని పేర్కొన్నారు. నాసిరకం రోడ్డు నిర్మాణానికి కారమైన కాంట్రా క్టర్, పర్యవేక్షణ అధికారులు, నాణ్యతను ధ్రువీకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

**పెద్ద ఆదిరాల నుంచి చిన్న రేవల్లి వరకు కొత్త బీటీ రోడ్డు : ఎమ్మెల్యే**

జడ్చర్ల మండలంలోని రామస్వామి గుట్ట తండా ప్రజల ఎన్నో ఏండ్ల కల నిరీక్షణకు తెరపడిందని, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు.

రోడ్డు లేని కారణంగా తాండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి వివరించి, బీటీ రోడ్డు మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు.
పెద్దఆదిరాల నుంచి రామస్వామి గుట్ట తాండ మీదుగా చిన్న రేవల్లి వరకు మొత్తం 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డును మంత్రి కోమటిరెడ్డి మంజూరు చేశారని, నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, ప్రతి గ్రామం, ప్రతి తాండ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరుఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**- శ్రీ విద్యా సింధుమాధవ తీర్థ స్వామి**

**మల్దకల్ నవంబర్ 26 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో బుధవారం శ్రీ విద్యా సింధుమాధవ తీర్థ స్వామి పాల్గొని రెండవ రోజు బ్రహ్మోత్సవాలలో పూజలు నిర్వహించారు. అలాగే హరిద్వార్ మాత భైరవ అమ్మ పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులు మధుసూదనాచార్యులు, రమేష్ ఆచారిపూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు.

అనంతరం వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అప్పుడే వారి జీవితానికి సాఫల్యం కలుగుతుందని తెలిపారు. శ్రీ తిమ్మప్ప స్వామి పై చరిత్రను పాటరూపంలో సిడిని స్వామీజీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్వారిఅరవింద రావు, చంద్రశేఖర రావు,మధుసూదన్ రెడ్డి,రామచంద్రారెడ్డి,పీవీరెడ్డి, పద్మారెడ్డి, నరేందర్ ఉప్పరి నారాయణ,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విద్యార్థులకు సన్మానం

**మక్తల్, నవంబర్ 26 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా టెన్ని కాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 20 వరకు హన్మకొండ ఐడిఎల్ పాఠశాలలో జరిగిన 9వ రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీల లో మక్తల్ పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు పాల్గొని క్రీడా ప్రతి భాను చాటి మెడల్, ప్రశంసా పత్రం పొందినట్లు పాఠశాల కరస్పాండెన్స్ కే. జగదీష్, ప్రిన్సిపల్ మహబూబ్ అలీ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో అజయ్ ఆరవస్థానం, గురు చరణ్ ఏడవ స్తానం, కార్తీక్ 9వ



స్థానం పొందినారు. వీరికి ఈనెల 26న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం పాఠశాలలో మెడల్, సర్టిఫికెట్స్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్రస్థాయి వివిధ క్రీడలలో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు పాల్గొనుటకు క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్న పిఈటి దామోదర్‌ను పాఠశాల కరస్పండేన్స్ కే. జగదీష్, ప్రిన్సిపల్ మహబూబ్ అలీ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

## తపస్ మండల అధ్యక్షులుగా రవీందర్ ఎన్నిక



**మక్తల్, నవంబర్ 26 (జనంసాక్షి)**

మక్తల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మక్తల్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు.

ఈ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపస్ మండల అధ్యక్షులుగా బి.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ కుమార్ గౌరవాధ్యక్షులుగా నరసింహులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వి.భీమ్ రెడ్డి తెలియజేశారు.

ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి కోసం అహర్నిశలు పనిచేస్తుందన్నారు.జిల్లా అధ్యక్షులు శేర్ క్రిష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎన్నికల పరిశీలకులు నాగార్జున్, ఆత్మార్ నర్సిరెడ్డి, వెంకట్ రాములు పాల్గొన్నారు.

# యధాతథ స్థితికి అవుసుల వాణికుంట

**కుంట కట్టను తొలగించాలని మేము ఎవరికి చెప్పలేదు భూ యజమాని**





**తూప్రాన్ నవంబర్ 26( జనం సాక్షి)::**
గత మూడు రోజుల క్రితం తూప్రాన్ పట్టణంలో అవుసుల వాణి కుంటకట్ట ఆక్రమణకు గురవుతే స్పందించిన ఇరిగేషన్ అధికారులు స్పందించి కుంతకట్టను జెసిబి సహాయంతో యధాతథ స్థితికి తీసుకోవచ్చారు. కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజ కవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యం లో కుంట కట్టను యధావిధిగా పునర్ నిర్మిం చారు. ఇరిగేషన్ డియి శ్రీకాంత్ ఏఈ అనిరాధ లు అక్రమార్కులు ధ్వంసం చేసిన కుంటాకట్టను జేసీబీ తో యధావిధిగా చేశారు. కుంటకు సంబంధిం చిన భూమి అసలు యజమాని లక్ష్మణ్ రావు కుటింబికులు అక్కడకు చేరుకుని మీడియాతో మాట్లాడుతూ అసలు పట్టాదారులము మేమె అం టూ ఈ కుంటను త్రవ్వే అధికారం మేము ఎవరిది చెప్పలేదని కుంట కట్టాను తీసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేము అనుమతి ఎవరికి ఇవ్వలేదని కుంటను త్రవ్విన అక్రమార్కుల ను హెచ్చరించారు. అనంతరం అక్కడకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, మాజీ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్త, మామిండ్ల కృష్ణ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అక్రమాలను అవినీతిని సహించదని కుంటకట్ట తొలగించిన విషయంలో పార్టీకి గాని, మా నాయకులు మాజీ ఎమ్మెల్యే తూముకుంటా నర్సారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం కుంట కట్ట ను పునరుద్ధరించడంలో కీలకంగా పని చేసిన జర్నలిస్టులను అభినందించారు. అక్రమాలకు అడ్డుకట్టవేయడంలో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పాత్రికేయులు కలిసి పటాకులు కాల్చారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, మామిండ్ల క్రిష్ణ, నారాయణ గుప్త, బొంది సిద్దిరాములు గౌడ్, యం.డి ఉమర్, బొల్లు నాగులు, స్థానిక విలేకరులు పాల్గొన్నారు.




# ఆలస్యంగా.. వెలుగులోకి ! ?

**అధికారుల నిర్లక్ష్యం .. పెరుగుతున్న నేరాలు**

**పాపన్నపేట, నవంబర్ 26 (జనంసాక్షి) :**
మెదక్ స్పెషల్ పోలీసులు ఏడుపాయలలో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది .! మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ సమీపం లోని హీరాలాల్ ఫంక్షన్ హాల్ లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేయగా పేకాట రాయుళ్ళు పట్టుకునేందుకు వెళ్ళిన పోలీసుల పై దాడి చేసేందుకు వారు ప్రయత్నం చేయడంతో అనుకోని సంఘటనగా గుర్తించిన పోలీసు ఉన్నత అధికారి తన వెంట ఉన్న రివాల్వర్ చూపించడంతో బయపడిన పేకాట రాయుళ్ళు వెనుకంజ వేశారు. కుటుంబీకులతో కలిసి విందులో పాల్గొనేందుకు వచ్చామని వదిలి పెట్టాలని వేడుకోవడంతో పోలీసులు వదిలి పెట్టినట్లు ఓ ఉన్నత అధికారి వెల్లడించారు. కాగా .. పోలీస్ అవుట్ పోస్టు కేంద్రం సైతం సమీపం లోనే ఉంది. గత సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ప్రారంభించారు. అయినా ఇలాంటి నేరా ఘటనలు జరగకుండా తగు చర్యలు చేపట్టడంలో దేవాదాయ శాఖ,అబ్కారీ శాఖ,పోలీస్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు.

# సామాజిక స్పృహతో సేవ చేయడం అభినందనీయం

**టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**అమ్మ ఫౌండేషన్ ను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్**




**సదాశివపేట నవంబర్ 26(జనం సాక్షి)**
సామాజిక స్పృహతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సదాశివపేట మండల పరిధి గొల్లగూడెం గ్రామంలో అమ్మ ఫౌండేషన్ ను టిజిఐఐసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో అమ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాటిక శాల జోగయ్య, ఫౌండేషన్ సభ్యులకు టీజీఐఐసీ చైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో సామాజిక కార్యక్రమాలు చేయాలన్నారు. అమ్మ ఫౌండేషన్కు వ్యక్తిగతంగాను, ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంక ల్పంతో గ్రామంలో ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పదవి అనేది శాశ్వతం కాదని మన వ్యక్తిత్వం.. సేవ చేయాలనే గుణం శాశ్వతం అని అన్నారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాటిక శాల జోగయ్య మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా విద్య, వైద్యం అందించాలని ఆశయంతో అమ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫౌండేషన్ ద్వారా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సేవలు చేస్తామని అన్నారు. ఫౌండేషన్ ఏర్పాటు సందర్భంగా గ్రామంలో గత నెల రోజుల ముందు నుండి డెలివరీ అయిన మహిళలకు 3000 రూపాయల ఆర్థిక సహాయంతో పాటు బేబీ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చిన్నా సాహెబ్, రాములు, సెక్రెటరీ కొల్యూరి రాజ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మల్లేశం, కోశాధికారి నిజాంపురం శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మండలాపురం యాదయ్య, నీరడి రమేష్, కొల్యూరి విజయ్ కుమార్, మైలారం ఆనంద్ కుమార్, నాయకులు చింటూ గౌడ్, గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీ

**ఊర్కొండ నవంబర్ 26, ( జనం సాక్షి )**
నాగర్ కర్నూల్ ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి వాహనం క్షుణ్ణంగా పరిశీలించాలని బుద వారం రోజు కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని ఊర్కొండ చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బందితో వాహనాలను ఆపి సిఐ నాగార్జున క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు పటిష్టంగా వాహన తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. అన్ని పోలీస్టేషన్లో పరిధిలలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున కల్వకుర్తి సర్కిల్లో ఉన్న చెక్పోస్టులలో అన్ని రకాల వాహనాలకు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**- అదనపు ఎస్పి రియాజ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 26(జనం సాక్షి):**
రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని నారాయణపేట జిల్లా అదనపు ఎస్పి ఎం.డి.రియాజ్ హుల్ హక్ తెలిపారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. ఎస్ఐలు వెంకటేశ్వర్లు, శివశంకర్, నరేష్, పురుషోత్తం, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ఎస్.ఈ. నవీన్ కుమార్ బాధ్యతలు చేపట్టారు



**నారాయణపేట నవంబర్ 26(జనం సాక్షి):**
నారాయణపేట నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.ఈ.గా నవీన్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ,1104 యూనియన్ తరపున సర్కిల్, డివిజన్ నాయకులు మొగులప్ప,శ్రీధర్ రెడ్డి లో ఆధ్వర్యంలో నూతన ఎస్.ఈ. నవీన్ కుమార్ కు శాలువా, పూలమాల తో సన్మానించారు.ఉమ్మడి జిల్లా పరిధిలో డి.ఈ.గా ఇక్కడ పని చేసిన సందర్భాన్ని గుర్తు చేశారు .జిల్లా లో అన్ని విభాగాల్లో ఉన్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఈ జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని ఎస్.ఈ.నవీన్ కుమార్ కోరారు. కార్యక్రమంలో డి.ఈ.నర్సింహా రావు, డి.ఈటి. జితేందర్, ఏ.డి. సుధా రాణి, మహబూబ్ నగర్ ఏ.డి. చంద్రశేఖర్, జడ్చర్ల నవీన్ కుమార్, ఏఈ. వెంకట్ నారాయణ, ఏఈటి వెంకట్రామారెడ్డిలు పాల్గొన్నారు.

**నూతన ఎస్.ఈ. నుండి సన్మానించిన జిల్లా అధ్యక్షుడు పోలెమోని కృష్ణ**

జిల్లా కాంట్రాక్టర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోలెమోని కృష్ణ, కతాల్ అహ్మద్, మొనోద్దీన్, తిప్రాస్ పల్లి కృష్ణ, అశోక్ గౌడ్ లు శాలువా పూలమాలతో సన్మానించారు.

# ఎన్నికల వేళ రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదు

- ఎస్ఐ చైతన్య కిరణ్

**రాయికోడు,నవంబర్ 27,(జనం సాక్షి)**




ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువలన ఎవరు కూడా 50 వేల నుంచి నగదును తీసుకెళ్లరాదని రైకోడ్ ఎస్సై చైతన్య కిరణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికలవేళ విలువైన వస్తువులు ఎక్కువ నగదు ను సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్లినట్లయితే సీజ్ చేయనున్నట్లు చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట నవంబర్ 26(జనం సాక్షి)**

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. పట్టణంలోని వీరాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవభక్తిని నమ్ముకున్న వారికి సుఖశాంతులు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, సీడీసీ చైర్మన్ గాడీల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండలాధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్ధన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పట్లూరి నాగరాజ్ గౌడ్, పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, నాయకులు కోడూరి శరత్, బిట్ల ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తులు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 26 :**



సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నిర్వహకుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండితులు దేశపతి చేతన్య శర్మ, ప్రహ్లాద్ వేదమంత్రోచ్చారణల మద్య ప్రత్యేక పూజలు, అర్చన అభిషేక కార్యాక్రమాలను నిర్వహించి ప్రత్యేక వేదిక ద్వారా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని కనుల పం డువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అయ్యప్ప స్వాములు చేసిన భజన కార్యక్రమంతో ఆలయ ఆవరణ మారుమోగింది. మెదట సుబ్ర హ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో తీసుకరాగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. సాయంత్రం స్వామికి పట్టాభిషేకం నిర్వహించి సకీర్తన చేశారు. వచ్చిన భక్తులకు తీర్ద ప్రసాదలతో పాటు అన్న ప్రసాదం అందించారు. అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.దశరథ్

**కొండపూర్ నవంబర్ 26( జనం సాక్షి)**



రైతులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులను రైతులకు పంచాలని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్. దశరథ్ అన్నారు. బుధవారం కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ ఆధ్వర్యంలో కొండాపూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి కొండాపూర్ తహసీల్దార్ అశోక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్. దశరథ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూ సేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్ల పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. సహజ వనరులపై గిరిజన హక్కులను కాపాడటానికి అటవీ హక్కుల చట్టం పెసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. భూమి అడవి నీరు ఖనిజాలను కార్పోరేట్లకు కట్టబెట్టొద్దని స్థానిక ప్రజల అభివృద్ధి కోసం మైనింగ్ నుండి 60% మిగులను స్థానిక సంస్థలకు కేటాయించాలన్నారు. జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. వ్యవసాయాన్ని ఆధునికరించడానికి వ్యవసాయ ఆధారిత పారిశ్రామికీకరణను సాధించడానికి ప్రభుత్వం పెట్టుబడులను పెంచాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పెత్తందారులకు ధారా దత్తం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రైతులు సుక్కమ్మ, బాల్ రాజ్, బాబు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం

-ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్, నవంబర్ 26(జనం సాక్షి)**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వడక్ పల్లి గ్రామ పరిధిలో రూ. 2.45కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం బొమ్మన కుంటలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు, వడక్ పల్లి లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన అంతర్గత రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో హై లెవెల్ బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌలిక వసతులతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఇంజనీరింగ్ డిఇ వెంకటరమణ, పంచాయతీ రాజ్ విభాగం డి ఈ సురేష్, సీనియర్ నాయకులు మల్లేష్, పాండు, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రామిరెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భగవన్నామస్మరణలో ముందుండాలి

చిన్న మల్లికార్జున స్వామిజి

**రాయికోడు,నవంబర్ 27,(జనం సాక్షి)**



భక్తులందరూ భగవన్నామ స్మరణలో ముందుండాలని అప్పుడే మానవ జన్మకు ముక్తి లభిస్తుందని అక్కమహాదేవి పీఠాధిపతి చిన్న మల్లికార్జున స్వామీజీ భక్తులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కుసునూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా భూముగొండేశ్వర విగ్రహాన్ని కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ భక్తులందరూ భగవ నామస్మరణ కొరకు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ మారుమూలమైన కుసునూరు గ్రామంలో బొంగునేశ్వర విగ్రహం ఏర్పాటు చేసి ఇంత పెద్ద మొత్తంలో కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు గొల్ల కురుమలంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల కొరకు పోడాలను పోరాడాలని పిలుపునిచ్చారు అతిథులందరికీ కుసునూరు కురుమ సంఘం తరఫున శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు గ్రామ పురవీధుల గుండా గొల్ల బిల్రా డోలు వాయిద్యాలతో ముందు ఆట పాటలు చేస్తూ డ్యాన్సులు డ్యాన్సులు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించారు అనంతరం గ్రామంలో అన్న ప్రసాదం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ ఎంపీటీసీ నల్లోల ఆగమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్. మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి శివకుమార్ పాటిల్. మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్ గౌడ్.మాజీ డైరెక్టర్ బసవరాజ్. నాయకులు జ్ఞానేశ్వర్,పలువురు గ్రామ పెద్దలతో పాటు కురుమ సంఘం నాయకులు ఆవు కొండ నర్సింలు, ప్రభాకర్, ఒగ్గు విటల్, పెంటయ్య,పలువురు దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య
బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్



**రాయికోడు, నవంబర్ 27,(జనం సాక్షి)**

విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ లు స్పష్టం చేశారు.మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన రాయికోడ్ లో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా కిరీబి పరిశ్రమ తరపు అందించిన బాక్సులు, బ్యాగులు, ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ సహకారంతో హాస్టల్లో విద్యార్థుల కు అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. బిసి హాస్టల్లో మరికొన్ని సమస్యలు ఉన్నట్లు హాస్టల్ వార్డెన్ శారద వివరించగా వెంటనే పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. హాస్టల్లో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం పై పలువురు విద్యార్థులకు అధికారులు అడగగా తమరికి సమయం ప్రకారం టిఫిన్ భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. హాస్టల్ వార్డెన్ శారద పని తీరుపట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,వైస్ చైర్మన్ భీమన్న, తాసిల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో షరీఫ్, ఎంఈఓ మానేయ, ఆర్ఐ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించాలి

ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు నివాళ్లు అర్పించారు.




**అధికారులచే ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్**

**మెదక్, నవంబర్ 26 (జనం సాక్షి ):**

మెదక్ కలెక్టరేట్ లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ ఏ.వో యూనస్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




**జిల్లా పోలీస్ కార్యాలయంలో..** రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, శైలేందర్, రామకృష్ణ, ఏఓ మణి, ఎస్ఐలు పాల్గొన్నారు.ః



**చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్‌లో** భారత రాజ్యాంగ సంవిధాన దివస్ ను ఘనంగా నిర్వహించిన్నారు. ఎస్సై నర్సింలు ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**అమరచింతలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**

**అమరచింత జనం సాక్షి నవంబర్ 26**

మండల కేంద్రంలో అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కె. పెద్ద బాలరాజు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు అమరచింత విజయ్, డివిజన్ అధ్యక్షుడు కిన్నెర మహేందర్, బిసి సంఘ నాయకుడు జి. శ్రీనివాస్ యాదవ్, పోతు రాము, మైనార్టీ నాయకులు మెకానిక్ సయ్యద్, మన్నాన్, దళిత సంఘాల నాయకులు ఎస్. ఆటో పండిత్, ఏ.సూరి, జ్ఞాన తేజ, కే సతీష్, ఎస్ శ్యాం సుమన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.





**నారాయణపేట జిల్లా కేంద్రంలో** అంబేడ్కర్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం సభ్యులు టి. ఆశప్ప,ఎస్. విజయ్ కుమార్,సత్యనారాయణ, శరణప్ప,బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు



**మక్తల్, నవంబర్ 26 (జనంసాక్షి) జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో** రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్ మాట్లాడారు. వెంకటేష్ గౌడ్, అశోక్ దండు, హర్ష అప్పి, గుంతలి ప్రవీణ్, నజీర్, కావలి వెంకటేష్, గుంతలి ఆంజనేయులు, నరసింహులు, వాకిటి శ్రీనివాస్ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



**ఉర్కొండ నవంబర్ 26, ( జనం సాక్షి ) మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో** రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో రాజ్యాంగ పీఠికను విద్యార్థులు ,ఉపాధ్యాయులు చదివి ,మండల కేంద్రంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పలువురు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

**స్థానిక జెడ్‌పిహెచ్ ఎస్‌లో** విద్యార్థిని,విద్యార్థులు నాడు రాజ్యాంగాన్ని ఆమోదించే సందర్భంగా రాజ్యాంగ సభలో జరిగిన చర్చను కళ్ళకు కట్టినట్టుగ ప్రదర్శించారు. ప్రదర్శనకు విద్యార్థులను సంసిద్ధులను చేసి అద్భుత ప్రదర్శన దిశగ వెన్నంటి నడిపిన సోషల్ ఉపాధ్యాయులైన కె. ఓదెలు, జి. సద్గుణా చారిలను పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మహమ్మద్ మహమూద్ అభినందించారు.




**ప్రతి విద్యార్థి రాజ్యాంగంపై అవగాహన ఉండాలి : ఎచ్ఎమ్. దండు శేఖర్**



**కృష్ణ, నవంబర్ 26 (జనం సాక్షి) ముడుమాల ప్రాథమిక పాఠశాలలో** ప్రధానోపాధ్యా యులు దండు శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారత రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించి, రాజ్యాంగ ప్రవేశికను చదివి ప్రతిజ్ఞ చేయించారు.



**మల్దకల్ మండల కేంద్రంలో** అంబేద్కర్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటన్న ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ గోవిందుపూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీగోవింద్ అంబేద్కర్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్,అంబేద్కర్ కమిటీ కార్యదర్శి అవినాష్,దేవన్న సత్యన్న,యేసుతదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో వేడుకలు**

**హుస్నాబాద్ నవంబర్ 26 జనం సాక్షి:**



హుస్నాబాద్ పట్టణంలో రాజ్యాంగ దినోత్సవాన్ని బీజేపీ ఘనంగా నిర్వహించింది. పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం



ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, ఇతర నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**చిలప్ చేడ్,26నవంబర్ జనంసాక్షి : అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో** చిలప్ చేడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యంగా దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ బానోతు ప్రవీణ్,స్థానిక ఎస్సై నర్సింలు మండల రెవెన్యూ అధికారి సునీల్ పాఠశాల ప్రధానోపాద్యాయులు అంబేత్కర్ యువజన మాజీ అద్యక్ష్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేడే సర్పంచ్‌ల నామినేషన్ షురూ


**- 10 గంటలకల్లా నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో నవంబర్ 26 జనం సాక్షి**

గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల నామినేషన్లకు 27వ తేదీన ఉదయం 10 గంటలకల్లా నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతి మొదటి దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పై సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహి ంచి వారి సందేహాలను నివృత్తి చేసి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. గ్రామ పంచాయతి మొదటి దశ ఎన్నికల నామినేషన్లకు గురు వారం ఉదయం 10 గంటలకల్లా నోటిఫికేషన్ పబ్లిష్ చేయాలని ఆర్వోలకు ఆదేశిం చారు. అభ్యర్థులు నామినేషన్లను వేసినప్పుడు వారి నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరి కంటే ఎక్కువ రిటర్నింగ్ అధికారి గదిలోకి రావడానికి



అనుమతించవద్దని సూచి ంచారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి, అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్ లో నిర్దేశించిన సూచనల మేరకే విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజే శారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు నిర్దేశించిన పత్రాలు తీసుకురాకపోతే వారి నామినేషన్ తిరస్కరించకుండా వారికి గడువుతో కూడిన నోటీసు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను జాగ్రత్తగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ కేంద్రాల్లో ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరిం చాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు ప్రకారమే నామినేషన్ల ప్రక్రియ నిర్వహి ంచాలని కలెక్టర్ సూచించారు. సమా వేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీపీవో తరుణ్, డిఎల్‌పీఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, టివో టి శ్రీనివాసులు, రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్టీఓ ఆఫీస్ అధికారులపై చర్యలేవి!

**తప్పుల తడకగా అటెండెన్స్ రిజిస్టర్**

**ఆఫీసుకు రాకున్నా వారానికి ఒకసారి సంతకాలు**

**కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

**హుస్నాబాద్, నవంబర్ 26, జనం సాక్షి:**

పదిమందికి ఆదర్శంగా నిలవాల్సినటువంటి ఎస్టీఓ కార్యాలయ అధికారులు తప్పుదారి పట్టారు. కార్యాలయానికి రాకున్నా కానీ హాజరు పట్టికలో అటెండెన్స్ వేసుకొని జీతాలు తీసుకుంటున్నారు. వారానికి ఒకరోజు కార్యాలయానికి వచ్చి ఒకేరోజు అన్ని సంతకాలు పెట్టి అదరహో అనిపిస్తున్నారు. దీనిపై దినపత్రికలో కథనం వచ్చినా కానీ, జిల్లా అధికారులు, కలెక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణంగా మారింది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బాధ్యతగా వ్యవహరించాల్సిన వీరు బాధ్యత మరిచి వ్యవహరిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. ఎస్టిఓ, ఏటిఓ జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ అధికారులు ఇష్టం వచ్చిన సమయానికి ఆఫీసుకు వస్తూ, వారికి నచ్చిన టైంకు ఇంటికి వెళ్తున్నారు. అయితే దీనిపై డిటిఓ స్పందించి హెచ్చరించినా కానీ వారి ప్రవర్తనలో మాత్రం మార్పు రాలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మరి దీనిపై కలెక్టర్ స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే.





## వీరనారి అంక్షా రెడ్డి

**తూప్రాన్ నవంబర్ 26 (జనం సాక్షి):**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన ఆంక్షా రెడ్డి మహిళా శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూమహిళల నాయక త్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుందని,ఆ దిశగా అంక్షా రెడ్డి వంటి ధైర్యవంతమైన నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు అంక్షా రెడ్డి పోషిస్తున్న పాత్ర ఆదర్శప్రాయమని, ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారు నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా.బాలేష్ గుప్తా సి ఆర్ జానకిరాములు. ఆశాజ్యోతి మల్లేశం. సిద్ధి రాములు.లంబ వెంకటేష్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్**



**జడ్చర్ల, నవంబర్ 26 (జనంసాక్షి):**

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కనీస వేతనాల హక్కును రక్షించాలని తెలంగాణ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ లక్ష్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, 26 వేల రూపాయల కనీస వేతనం అందించాలని, రాష్ట్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు ఐ.ఎఫ్.ఐ.ఎస్ పోర్టల్ లో కార్మికుల పేర్లు నమోదు చేస్తున్న సందర్భంగా 60 ఏళ్ల పైబడిన కార్మికుల ఉద్యోగ వివరాలు పొందుపరిచి వారి కుటుంబ సభ్యులకు మళ్లీ ఆ యొక్క ఉద్యోగాన్ని కల్పిస్తూ పోర్టల్ లో వారు పేర్లు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న కార్మికుల ఈపీఎఫ్ నిధులను వెంటనే అందజేయాలని, కార్మికులకు, ఉద్యోగులకు రావలసిన డ్రెస్సులు, సబ్బులు, నూనెలు, పనిముట్లు, చీపుర్లు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, ఉపాధ్యక్షులు శివలీల, యాదయ్య, అంజమ్మ, మహేష్, రమేష్, విద్యాసాగర్, చంద్రకళ, శ్యామల, కళమ్మ యాదమ్మ, అలివేలు, శ్రీనివాసులు, పాండు గణేష్ సాయి, కార్మికులు పాల్గొన్నారు.

## మోడల్ టీచర్లకు నోషనల్ సర్వీస్ లబ్ధి త్వరలో

**నవంబర్ 26 జనం సాక్షి:**

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2014లో ఉద్యోగాల్లో చేరిన టీచర్లకు, 2013 జూన్‌లో పోస్టింగ్‌లు పొందిన వారితో సమానంగా మూలవేతనం ఇచ్చేలా నోషనల్ సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైంది. ఒకే నోటిఫికేషన్ వెలువడినా, వివిధ కారణాలతో ఎంపికైన ఉపాధ్యాయుల్లో కొందరికి 2013లో, మరికొందరికి 2014లో పోస్టింగులు ఇవ్వడంతో వేతనాల్లో అసమానతలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ పొరపాటు కారణంగా తమకు అన్యాయం జరిగిందని భావించిన 2014 బ్యాచ్ టీచర్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, వచ్చే 2025 ఏప్రిల్ 1 నుంచి 2013 బ్యాచ్‌తో సమానంగా మూలవేతనం అమలు చేయాలని న్యాయస్థానం గత ఏప్రిల్‌లో తీర్పు ఇచ్చింది. అయితే విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయకపోవ డంతో కొందరు టీచర్లు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయగా, ఈ నెల 13న హైకోర్టు మరోసారి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించింది. దీంతో సంబంధిత దస్త్రానికి ఆర్థికశాఖ ఆమోదం తెలిపిందని, దీనికి సీఎం త్వరలో అనుమతి ఇవ్వాలని తెలంగాణ మోడల్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూతం యాకమల్లు కోరారు.

## ఎన్.ఎస్.యు.ఐలో చేరిన సూర్య చౌహాన్

**జడ్చర్ల, నవంబర్ 26 (జనంసాక్షి):**

జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన సూర్య చౌహాన్, అతిఫ్ లు ఎన్.ఎస్.యు.ఐ లో చేరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి అనుప శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి బుధవారం సూర్య చౌహాన్, అతిఫ్ లకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూర్య చౌహాన్ మాట్లాడుతూ ఎన్.ఎస్.యు.ఐలో చేరడంతో బాధ్యత పెరిగిందని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివాస్‌ను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 26 (జనం సాక్షి)**

తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ప్రతిబింబించేలా ఈనెల 29న దీక్షా దివాసులు ఘనంగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు చింత ప్రభాకర్ పార్టీ కార్యకర్తలకు బుధవారం పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్ర ంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జిల్లా లోని ముఖ్య నేతలతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన దీక్షా దివా సందర్భ ంగా సన్నాహక సమావేశం నిర్వహించారు.

సన్నా హక సమా వేశానికి ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మె ల్యేలు చంటి క్రాంతి కిరణ్, మహా రెడ్డి భూపాల్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివ కుమార్, శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. దీక్షా దివా సందర్భంగా కార్యక్రమాలపై సమగ్ర ప్రాణాలిక రూపొందిస్తూ ఏర్పాట్లను చర్చిం చారు. దీక్షా దివస్ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించేందుకు అందులో కట్టుబడి పని చేయాలని సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కెసిఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ వచ్చేదా అని ఆలో చించాలన్నారు. బిఆర్ఎస్‌ని కేసీఆర్‌ను కనుమరు గు చేయడం ఎవరి తరం కాదు.. తెలం గాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో అనే గొప్ప త్యాగ నిరతితో దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిం చారు. దీక్షా దివస్ స్ఫూర్తితో తెలంగాణ హక్కుల కోసం పోరాడుదాం అన్నారు. తెలంగాణ ఉద్యమ ్కారులకు, తెలంగాణ అమరుల కుటుం బాలకు సన్మాన కార్యక్రమం ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ కెసిఆర్ పోరాట పటిమతోనే తెలంగాణ సాధించుకున్నాం..కేసీఆర్ పాలన లో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ఉద్యమాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చాల ని అన్నారు.

**దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ సమైక్య ప్రభుత్వంలో ఎంత నిర్బంధం దీక్ష విరమించుదు అని తప్పుడు ప్రచారాలు చేయించిన కేసీఆర్ మొండి గా దీక్షను కొనసాగించారు. ప్రస్తుత తరానికి దీక్ష దివాస్ గురించి తెలియాల్సి ఉంది... పెద్ద ఎత్తున హాజరై దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అన్నారు. మాజీ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ సాధ్యమైందని... తెలంగాణ కెసిఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ నుండి పట్టు పోరాట పటిమ నేటి తరానికి తెలియాల్సి అవసరం ఉంది. కార్యక్ర మంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం , బాల్ రాజ్, మెట్టు కుమార్ ,మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా శ్రీహరి, పట్టణ కార్యదర్శి పేరమళ నర్సింలు, వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు ఉన్నారు.



## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి : ఎంపీడీవో

**వెల్దండ నవంబర్ 26 ( జనంసాక్షి ) :**

మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామి నేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడా లని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అధికా రులకు సూచించారు. బుధవారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ నామి నేషన్ల ప్రక్రియ పై, ఆర్వో, ఏఆర్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎన్నికల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొదటి విడతలో భాగంగా మండలంలోని 32 గ్రామపంచాయతీ ల్లో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాలు ఉపసంహరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు వరకు ఎలాంటి తప్పులు దొర్లకుండా ఒకటి బందీగా నిర్వహించాలని చెప్పారు. నామినేషన్ల స్వీకరణకు మండలంలో 3 క్లస్టర్లను ఏర్పాటు చేసి 18 మంది ఆర్వో, ఏఆర్‌ఓలను నియమిం చినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీఓ లక్ష్మణ్ రాథోడ్, పర్యవేక్షకుడు మోహన్ లాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పీఠంపై యువత చూపు !

ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి , ఎంపీటీసీ టికెట్ ఆశించి జిల్లా పరిషత్ చైర్మన్ లేదా ఎంపీపీగా అవకాశం వస్తుందని ఆశించారు. కానీ జెడ్పిటిసి, ఎంపీపీ రెండు రిజర్వేషన్లు ఎస్సీలకు కేటాయించారు. కనీసం తన గ్రామం పిల్లోడిలో సర్పంచిగా పోటీ చేద్దామన్న అక్కడ కూడా ఎస్సీ రిజర్వేషన్ రావడంతో నిరాశకు గురయ్యారు. ఇలా కొంతమందికి రిజర్వేషన్లు కల్సి రాకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తే పోటీ చేయాలనుకున్న వివిధ పార్టీల రాజకీయ నాయకులు రిజర్వేషన్ల తీరును చూసి ఒక్కసారిగా కంగుతున్నారు అనుకున్నది ఒక్కటి అయింది ఒక్కటి అంటూ చర్చించుకుంటున్నారు.

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో అంతర్యుద్ధం :** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతల మధ్య ఆధిపత్యపోరు నడుస్తుంది. చాలా మండల లలో మండలంలోని ద్వితీయ శ్రేణి నేతల మధ్య ప్రజా ప్రతినిధుల మధ్య నివురు గప్పిన నిప్పులా ఆగాదం ఉనప్పటికీ బయటపడటం లేదు. దీనికి అంతటికి కారణం రాజకీయ ఆదిపత్యం కోసమని తెలుస్తోంది. కొంతమంది కొంతమంది రాష్ట్ర, మండల నాయకుల మధ్య కొరవడిన సక్యత చర్చనీయాంశంగా మారిందని ఆయా మండలల ప్రజలు గుసగుసలాడుతు న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము చెప్పిన వారికే సర్పంచ్ కు అవకాశమివ్వాలని ఇరువర్గాలు పట్టు పడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మునిపల్లి మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ స్థానిక నాయకులకు సఖ్యత లేకపోవడంతో మండల స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా కొనసాగే అవకాశం ఉందని చెప్పుకోవచ్చు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్గళ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్‌సైట్‌లో నవీకరిం చాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీలలో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పిం చేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదులో ఉండాలని అన్నారు. వీసీ అనంతరం ఎన్నికల నిర్వహణ మీద సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ సాఫీ గా జరగలన్నారు. ప్రతీ ఒక్కరికి ఎన్నికల నియమ నిబంధనల పై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు జరిగే ప్రతీ ప్రక్రియ పైన సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో విధులు నిర్వర్తించే ప్రతీ ఒక్క అధికారి తమ విధుల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అనుసరించాల న్నారు. ఈ వీసీలో జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.




## మెదక్ కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

**మెదక్, నవంబర్ 26 (జనం సాక్షి):**



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్‌ను డిపిఆర్ఓతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, ప్రవీణ్, కార్యాలయ ఉద్యోగులు, ప్రవీణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం




**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్26 (జనం సాక్షి) :**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలసి ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, డీపీఆర్వో రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ వో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రామ పాలన అధికారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడికి వెల్దండ మండల ఆర్మీ సైనికుల ఘనంగా సన్మానం

**వెల్దండ నవంబర్ 26 (జనంసాక్షి) :** నూతనంగా గ్రామ పాలన అధికారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్మీ మాజీ సైనికుడు ప్రస్తుతం గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న మట్ట చంద్రశేఖర్ గౌడ్‌ను వెల్దండ మండల ఆర్మీ సైనికులు ఘనంగా శాలువలతో సన్మానించారు ఈ సందర్భంగా వెల్దండ మండల ఆర్మీ సైనిక సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పురుషోత్తమ చారి మాట్లాడుతూ తమ తోటి మాజీ సైనికుడికి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ సైనికుల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మట్ట శరత్ గౌడ్ శ్రీను కురుమిద్ద వెంకటేష్ గణేష్ యాదగిరి ఆర్మీ సైనికులు శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**భారత రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ**

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 26(జనం సాక్షి ):**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం లో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు వుందని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.పి.ఓ నిఖిల,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**




**అల్లాదుర్గం నవంబర్ 26 (జనంసాక్షి)**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ రేణుక రెడ్డి రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేయించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మల్లయ్య సిబ్బందితో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై శంకర్, ఏఎస్ఐ గాలయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**అంబేద్కర్ లా కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 26( జనం సాక్షి)**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథిగా హాజరయి భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ (నేషనల్ కన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ప్లేడ్జి) ను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనది అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకుని ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.








ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**తూప్రాన్ నవంబర్ 26( జనం సాక్షి)**
భారత రాజ్యాంగం దేశ సమగ్రత సమానత్వం ప్రజాస్వామ్యం స్వాతంత్రం న్యాయం వంటి మూల్యాలను కాపాడిన మాతల గ్రంథమని తూప్రాన్ ఆర్డివో జయచంద్ర రెడ్డి తెలిపారు. తుప్రాన్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌లో రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహిం చారు.

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన హెచ్.శేఖర్**

**కొండాపూర్ నవంబర్ 26, ( జనం సాక్షి)**



భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రతీ ఒక్కరు పాలకులు, అధికారులు పౌరులు దేశభక్తి కలిగిన వారేనని అన్నారు. మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షులు హెచ్ శేఖర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నర్సింలు మల్లేశం రామచంద్రయ్య రామచందర్ రెడ్డి దావల్ రెడ్డి బుచ్చయ్య అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**వనపర్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో** జిల్లా అధ్యక్షులు డి నారాయణ, వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు కల్పన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాశెట్టి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి బాల్నగర్ సూరి మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ కార్యాలయం సెక్రటరీ ఆగు పోగు కుమార్ మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చురాములు మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ కార్యవర్గ సభ్యులు చాయ్ పత్తా గోపి మాజీ అధికార ప్రతినిధి కదిరే మధు పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ విజయ్ కడమంచి శివ తదితరులు పాల్గొన్నారు.





**శ్రీరంగాపూర్ మండల పరిధిలో** తాటిపాముల గ్రామంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం అని సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అన్నారు. అనంతరం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలుస రాజు గౌడ్, మాజీ సర్పంచ్ బజారన్న,కురుమూర్తి, సుధాకర్ ,స్వామి ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**మండల పరిధిలోని చెర్యూర్ గ్రామంలో** ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెరుకూరు లో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేసిన అమృత సరోవర్ కుంట పై ఏపీవో ఈశ్వర్ జి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్ జి, ఫీల్డ్ అసిస్టెంట్, పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో రాజ్యాంగ దినోత్సవ సదస్సు**



**హుస్నాబాద్ నవంబర్ 26 జనం సాక్షి:** హుస్నాబాద్‌లోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో జెఎసి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సదస్సు జరిగింది. జెఎసి కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షత వహించారు. నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. హెచ్. వాగీషన్ మాట్లా డుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమమని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయాలనే శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి, జెఎసి కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి రాజ్యాంగ అవగాహన, యువతలో బాధ్యతాభావం పెంపొందించాలని పిలుపునిచ్చారు.

